This Question Paper contains 4 Printed Pages.

**03T(A)**

# TELUGU, Paper-I

*(First language)*
(Composite Course)
**Parts A and B**

***Time : 3 hours 15 min.]*** ***[Maximum Marks : 60***

**సూచన:**

(1) ఈ ప్రశ్న పత్రంలో **పార్టు - A, పార్టు - B** విభాగాలుంటాయి.

(2) **పార్టు - A** రెండు సెక్షన్‌లుగా ఉంటుంది. **పార్టు - A** కు సమాధాన పత్రంలో, **పార్టు - B** కు ప్రశ్న పత్రంలోనే సమాధానాలు రాయాలి.

(3) **అన్ని** ప్రశ్నలకు సమాధానములు రాయాలి.

(4) మొదటి **15** ని॥లు ప్రశ్నపత్రం చదవడానికి, మిగిలిన **3** గం॥లు సమాధానములు రాయడానికి కేటాయించాలి.

---

## Part - A

***Time : 2 hours 30 min.*** ***Marks : 40***

**I. అవగాహన – ప్రతిస్పందన** (**15** మార్కులు)

**1.** క్రింది పద్యాలలో **ఒక** పద్యానికి ప్రతిపదార్థం రాయండి. **1×5=5**

శివరాజంతట మేల్కసుంగుఁ దెరలో స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవసౌదామినిఁబోలు నా యవనకాంతారత్నమున్ భక్తి గౌ
రవముల్ వాఱఁగఁ జూచి పల్కె, "వనితారత్నంబు లీ భవ్యహైం
దవ భూజంగము పుణ్యదేవతలు; మాతా! తప్పు సైరింపుమీ!"

**లేదా**

పట్టుగ నీశ్వరుండు తనపాలిట నుండిపుడిచ్చినంతలోఁ
దిట్టక దీనదేహులను తేటగ లాలనఁజేసి, యన్నమున్
బెట్టు వివేకి మానసముఁ బెంపొనరించుచు నూరకుండనన్
గుట్టుగ లక్ష్మిఁ బొందుఁ; ధరిగొండ నృసింహ! దయాపయోనిధీ!

2. క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 5×1=5

తలనుండు విషము ఫణికిని
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
తలతోకయనక యుండును
ఖలునకు నిలువెల్ల విషము గదరా సుమతీ!

**ప్రశ్నలు:**

అ) ఫణికి విషం ఎక్కడ ఉంటుంది?

ఆ) తోకలో విషం దేనికి ఉంటుంది?

ఇ) ఖలునకు విషం ఎక్కడ ఉంటుంది?

ఈ) ఖలుని స్వభావం ఎలా ఉంటుంది?

ఉ) ఈ పద్యానికి మకుటం ఏది?

3. క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $5\times\frac{1}{2}=2\frac{1}{2}$

ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి. చారిత్రాత్మకంగా అమరావతికి విశిష్టమైన స్థానం ఉంది. బుద్ధుని పాదస్పర్శతో పునీతమైన ప్రాంతమిది. ఇక్ష్వాకులు మొదలు ఎందరో రాజులు ఈ ప్రాంతాన్ని పాలించారు. ఆయా రాజుల పరిపాలనా విధానాలు, మతాచారాలు, సంస్కృతీ సంప్రదాయాలు అమరావతిపై గట్టి ప్రభావాన్ని చూపాయి. అందువల్లనే అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు సాంస్కృతిక రాజధాని అయింది. అమరావతిని మొత్తం మూడు దశల్లో 35 సంవత్సరాలలో సర్వాంగ సుందరంగా నిర్మిస్తారు. అమరావతి నగర నిర్మాణానికి రైతులు భూములను ఇచ్చి తమ వదాన్యతను చాటుకున్నారు. సింగపూర్, జపాన్ దేశాల భాగస్వామ్యంతో ఆకాశహర్మ్యాలు, ఉద్యానవనాలు, సరస్సులు నిర్మించబడతాయి. అనతికాలంలోనే వెలగపూడిలో నూతన సచివాలయం, శాసనసభ, శాసనమండలి భవనాలు అందుబాటులోకి వచ్చాయి. అమరావతి నగరం శరవేగంగా అభివృద్ధి చెందడానికి మన ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయం. రాష్ట్ర ప్రజలందరు నిస్వార్థంతో అమరావతి నగర నిర్మాణానికి సహకరించాలి.

**ప్రశ్నలు:**

అ) ఆంధ్రుల నూతన రాజధాని ఏది?

ఆ) అమరావతి ఎవరి పాదస్పర్శతో పునీతం అయింది?

ఇ) అమరావతిని ఎన్ని దశల్లో నిర్మిస్తారు?

ఈ) అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తున్నది ఎవరు?

ఉ) పై పేరా చదివి ఒక ప్రశ్నను తయారు చేయండి.

4. క్రింది కరపత్రాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. $5 \times \frac{1}{2} = 2\frac{1}{2}$

<u>ఆదుకోండి!</u>

దాతలారా! పెద్ద మనసుతో పేదవారిని ఆదుకోండి. తిండి లేని అభాగ్యులెందరో ఉన్నారు. లేత చేతులతో కూలి పని చేసే బాల కార్మికులు ఎందరో ఉన్నారు. రోగాలతో పోరాడలేక బిక్కమొగాలు వేసిన దౌర్భాగ్యులెందరో! ఆ అనాథలు, అభాగ్యులు మన సోదరులే. వాళ్ళంతా మనవాళ్ళే. మన సంపదలో కొద్దిగా దానం చేద్దాం. అందరిని ప్రేమతో ఆదుకుందాం. మన ఉదారతను చాటుకుందాం. గొప్ప మనసుతో ఆలోచించండి. అనాథల జీవితాల్లో వెలుగులను నింపుదాం. మానవసేవే మాధవసేవ.

ఇట్లు,
నిర్మల హృదయ సేవా సమితి,
కొత్త అన్నసముద్రం (గ్రామం),
త్రిపురాంతకం (మండలం),
ప్రకాశం (జిల్లా).

**ప్రశ్నలు:**

అ) ఎవరిని మనం సోదరులుగా భావించాలి?

ఆ) పెద్దమనసుతో ఎవరిని ఆదుకోవాలి?

ఇ) మాధవసేవతో సమానమైనది ఏది?

ఈ) ఈ కరపత్రం దేనికి సంబంధించినది?

ఉ) ఈ కరపత్రాన్ని రూపొందించింది ఎవరు?

**II. వ్యక్తీకరణ – సృజనాత్మకత** (25 మార్కులు)

ఈ క్రింది ప్రశ్నలకు నాలుగు లేదా ఐదు వాక్యాలలో సమాధానం రాయండి. $5 \times 2 = 10$

5. 'భిక్ష' పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

6. 'పీఠిక' అనే ప్రక్రియను వివరించండి.

7. ఆచార్య నాగార్జునుని గురించి రాయండి.

8. 'గోరంత దీపాలు' కథానిక ద్వారా మీరు గ్రహించిన ఐదు విషయాలను పేర్కొనండి.

9. హనుమంతుని పాత్ర స్వభావాన్ని వివరించండి.

క్రింది ప్రశ్నలకు పది వాక్యాలు మించకుండా వ్యాసరూప సమాధానాలు రాయండి. $3 \times 5 = 15$

10. 'వెన్నెల' పాఠ్యభాగం ఆధారంగా ఎఱ్ఱన వర్ణించిన వెన్నెల గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.

**లేదా**

మానవ ప్రస్థానంలో కళ, కవిత, విజ్ఞానం తోడున్నాయని కవి వర్ణించాడు గదా! దీనిని నీవు ఎలా సమర్థిస్తావు?

11. వాలి, సుగ్రీవుల వైరానికి గల కారణాలను వివరించండి.

**లేదా**

రామాయణం ఆధారంగా అన్నదమ్ముల అనుబంధాన్ని విశ్లేషించండి.

12. మరుగుదొడ్ల వాడకంపై ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా కొన్ని నినాదాలు రాయండి.

**లేదా**

పల్లెల అందచందాలను, అక్కడి ప్రజల అనుబంధాలను తెలియజేస్తూ మిత్రునికి లేఖ రాయండి.

---

**03T(B)**

# TELUGU, Paper-I

*(First language)*
(Composite Course)
**Parts A and B**

***Time : 3 hours 15 min.]*** ***[Maximum Marks : 60***

**సూచన :** విద్యార్థులు సమాధానములు ఈ ప్రశ్నపత్రములోనే నిర్దేశించిన విధంగా సంబంధించిన ప్రశ్నల క్రింద ఇచ్చిన ఖాళీస్థలంలోనే వ్రాయాలి. పూర్తి చేసిన ప్రశ్నపత్రాన్ని **Part - A** సమాధాన పత్రంతో జతపరచండి.

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 20***

**III. భాషాంశాలు**

**క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించి వాటికెదురుగానున్న బ్రాకెట్లలో ఆ జవాబులను సూచించే (A/B/C/D) అక్షరాలను రాయండి.** 18×1=18

**1.** గంగాజలంతో పునీతం అయింది. – గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి. [ ]

(A) పర్వము (B) వైభవము

(C) ఉపేతము (D) పవిత్రము

**2.** గృహమును ధరించి యుండునది – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించండి. [ ]

(A) సైరంధ్రి (B) పురంధ్రి

(C) పరంధ్రి (D) జయంధ్రి

**3.** కౌముది అందరిని ఆకర్షించింది. – గీత గీసిన పదానికి పర్యాయపదాలను గుర్తించండి. [ ]

(A) కానుక, అంతరంగం (B) ప్రవాహం, నెమలి

(C) వెన్నెల, యామిని (D) జ్యోత్స్న, చంద్రిక

4. <u>గురువు</u> వందనీయుడు – గీత గీసిన పదానికి నానార్థాలను గుర్తించండి. [ ]

(A) ఉపాధ్యాయుడు, తండ్రి (B) జనకుడు, జామాత

(C) బలీయం, బరువు (D) బోధకుడు, చోదకుడు

5. భక్తులు తీర్థ<u>యాత్ర</u> చేశారు – గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి. [ ]

(A) యేతర (B) యోతర

(C) పాతర (D) జాతర

6. మానవులు <u>నిరాశ</u> చెందవద్దు. – గీత గీసిన పదం ఏ సంధి? [ ]

(A) వృద్ధి సంధి (B) సవర్ణ దీర్ఘ సంధి

(C) గుణ సంధి (D) విసర్గ సంధి

7. మూలమును అనుసరించి – ఈ విగ్రహ వాక్యానికి సమాసపదం గుర్తించండి. [ ]

(A) ప్రతిమూలం (B) యతిమూలం

(C) గతమూలం (D) అనుమూలం

8. <u>భారతదేశం</u> పుణ్యభూమిగా గుర్తింపు పొందింది? – గీత గీసిన పదం ఏ సమాసము? [ ]

(A) ఉపమాన పూర్వపద కర్మధారయము

(B) ఉపమాన ఉత్తరపద కర్మధారయము

(C) సంభావనా పూర్వపద కర్మధారయము

(D) సంభావనా ఉత్తరపద కర్మధారయము

9. గుట్టుగ – ఈ పదానికి గణమును గుర్తించండి. [ ]

(A) భ గణము (B) జ గణము

(C) త గణము (D) స గణము

10. మ, స, జ, స, త, త, గ – ఈ గణాలు గల వృత్తమును గుర్తించండి. [ ]

(A) చంపకమాల (B) ఉత్పలమాల

(C) శార్దూలము (D) మత్తేభము

11. గంగానది వేగంగా ప్రవహించింది. – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి. [ ]

(A) ఛేకానుప్రాసాలంకారం (B) వృత్త్యనుప్రాసాలంకారం

(C) యమకాలంకారం (D) శ్లేషాలంకారం

12. ఉపమాన, ఉపమేయాలకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పినట్లైతే అది ఏ అలంకారం? [ ]

(A) అర్థాంతరన్యాసాలంకారం (B) ఉపమాలంకారం

(C) రూపకాలంకారం (D) అతిశయోక్తి అలంకారం

13. లత పూలు కోసింది. లత దండ కట్టింది. – ఈ వాక్యాలు సంశ్లిష్ట వాక్యంగా మారడం గుర్తించండి. [ ]

(A) లత పూలు కోయడంతో దండ కట్టింది.

(B) లత దండ కట్టాలని పూలు కోసింది.

(C) లత పూలు కోసి దండ కట్టింది.

(D) దండ కట్టడం కోసం లత పూలు కోసింది.

14. రవి పుస్తకం చదువుతూ దిక్కులు చూస్తున్నాడు. – ఇది ఏ రకమైన సంశ్లిష్ట వాక్యం? [ ]

(A) చేదర్థక వాక్యం (B) శత్రర్థక వాక్యం

(C) క్త్వార్థక వాక్యం (D) అప్యర్థక వాక్యం

15. అందరు మొక్కలు నాటండి. – ఇది ఏ రకమైన వాక్యం? [ ]

(A) తద్ధర్మార్థక వాక్యం (B) విధ్యర్థక వాక్యం

(C) నిషేధార్థక వాక్యం (D) సామర్థ్యార్థక వాక్యం

16. దయతో లోపలికి అనుమతించండి. – ఇది ఏ రకమైన వాక్యం? [ ]

(A) అనుమత్యర్థక వాక్యం (B) నిశ్చయాత్మక వాక్యం

(C) ప్రార్థనార్థక వాక్యం (D) తుమున్నర్థక వాక్యం

**17.** మరణించడం అనే సందర్భంలో ప్రయోగించే జాతీయాన్ని గుర్తించండి. [ ]

(A) కబంధ హస్తాలు (B) తునాతునకలు

(C) కాలధర్మం చెందడం (D) కలుపుదీయడం

**18.** ఉన్నదంతా ఊడ్చుకుపోవడం – ఈ జాతీయానికి అర్థం గుర్తించండి. [ ]

(A) ఉన్నది మొత్తం రక్షించడం

(B) లేనిదంతా రాబట్టడం

(C) పూర్తిగా నాశనం కావడం

(D) పూర్తిగా సమకూరడం

**క్రింది పదాలను ఉపయోగించి అర్థవంతమైన వాక్యాలు రాయండి.** **2×1=2**

**19.** కడుపులు మాడ్చుకొను :-

..........................................................................................................................

**20.** అగ్రతాంబూలం :-

..........................................................................................................................